# తారుమారు

ఉద్యోగంకోసం చెన్నపట్నం రోడ్లను అరగదీస్తు తిరుగుతున్న రాజాను, ఒక రోజున ఆపద్బాంధవుడులా మిత్రుడు చంద్రం తటస్థపడి ప్రశ్నలవర్షం కురిపించాడు.

"వారం రోజు లయిందిరా" వచ్చి, "స్నానం భోజనం మఠం నిద్రాను. ప్రస్తుతం ఉద్యోగ ప్రయత్నంలో వున్నాను"... "అయితే ఇంతకీ ఇక్కడ నువ్వేం చేస్తున్నటూ" అన్నాడు రాజా.

"నేనా, నేనిక్కడ సెంట్రల్ ఎక్సైజ్‌లో పనిచేస్తున్నానురా. సంవత్సరమున్నరయింది ఇందులో చేరి"... "రూం కెళ్దాం పద అన్నాడు" చంద్రం.

"ఏం ఫామిలీ పెట్టలేదా" అన్నాడు రాజా.

"లేదురా ఇల్లు దొరకలేదు. ఇల్లు దొరికితే పెడదామనుకుంటున్నాను".

ఇలా మాట్లాడుకుంటూనే రూం చేరుకున్నారు. ఆ రాత్రి భోంచేసి సెకండ్ షోకు వెళ్ళి 2 గంటలకు రూం చేరుకున్నారు.

మర్నాడు ఉదయం ఇద్దరూ కలిసి భోంచేశారు. చంద్రం ఆఫీసుకు వెళ్లాడు. రాజా రూముకువచ్చి, సుశీలకూ తండ్రికీ క్షేమం తెలుపుతూ వుత్తరాలురాసి పోస్టు చేశాడు.

సాయంత్రం చంద్రం ఆఫీసునుంచి రాగానే ఇద్దరూ కలిసి కాఫీ త్రాగి బీచికి బయలుదేరారు.

"రాజా నీవు ఎన్నాళ్ళున్నా బాధ లేదు" నువ్వేం విచారించకద్దు! ఒక ఆప్త మిత్రునికి సహాయం చేయగలుగుతున్నానని సంతోషంగా వుంది. నా హోటల్లో చెప్తాను. నీ యిష్టమొచ్చినప్పుడెళ్ళి కాఫీ త్రాగు, భోంచెయ్యి. నువ్వు నీ స్వంతం కానీగూడ ఖర్చుపెట్టనవసరం లేదు." అన్నాడు చంద్రం.

* * *

"పోస్ట్" అన్న కేకతో త్రుళ్ళిపడి లేచి పోస్టుమేన్ ఇచ్చిన కవరు విప్పుతున్నాడు చంద్రం.

'జె. వి. రాజా' అని గుండ్రంగా చెక్కివున్నాయి అక్షరాలు. క్రింద "సుశీల" అని ఉంది.

రాజా ఎక్కడికో వెళ్ళాడు ప్రొద్దుటే. దాన్ని చూసేసరికి చింపబుద్ధయింది చంద్రానికి. సాహసించి తెరిచాడు. ఆ ఉత్తరం క్రింద నుండి పైకి పదిసార్లు అక్షరం పొల్లుపోకుండా చదువుకున్నాడు. చదివి దాన్ని జేబులో దాచుకున్నాడు.

**సి. వి. రావు**

అది రాజాదని ఆలోచన రాగానే భయం వేసింది. "ఇది రాజాకి తెలిస్తే ఇంకేమైనా ఉందా...పనిమాలి గదికి తీసుకువచ్చి చేసేది ఇదా అని ఎంత కోపపడతాడు. బాగా ఆలోచించుకుని క్షమించమని ప్రాధేయపడదామనుకున్నాడు చంద్రం కాని అలా చేయలేక, భయపడి ఊరుకున్నాడు ఏమైతే అయిందని."

* * *

"ఇంకా సుశీలదగ్గర్నుంచి ఉత్తరంరాలేదెందుచేతో అని ఆలోచిస్తున్న రాజా 'పోస్ట్' అన్న కేకతో ఉలిక్కిపడి ఉత్సాహంగా లేచాడు. ఉత్తరం తీసుకోవటంతోనే అతనిముఖాన్ని విచారం అలుముకుంది.

'ఆ అక్షరాలు చూసేసరికి దాన్ని చింపాలనుకున్నాడు రాజా.'

'తరువాత దాని పర్యవసానం ఆలోచించేస్థితిలో లేడు.'

అది చంద్రం భార్య 'లీల' దగ్గర్నుంచి వచ్చింది.

ఒకటికి పదిసార్లు చదువుకున్నాడు. అహో ఎంత బాగుంది. అలాంటి ఉత్తరం తను జన్మలో చూడగలడా... అందుకని దాన్ని తను దాచుకోవాలనుకున్నాడు.

"కాని ఇది చంద్రానికి తెలిస్తే ఇంకేమయినా ఉందా...

"ఇన్నాళ్ళనుంచి తన్ను పోషిస్తూ ఎంతో అభిమానంతో తన్ను కానీ కూడ ఖర్చు పెట్టనివ్వకుండా చూస్తున్న చంద్రానికింత ద్రోహం తలపెట్టినట్లు తెలిస్తే ఇంకేమైనా ఉందా?"

ఇలా ఆలోచనలు వచ్చేసరికి దాన్ని చెప్పేసి క్షమించమని ప్రాధేయపడాలనుకున్నాడు."

* * *

ఆ సాయంత్రం చంద్రం ఆఫీసునుంచి వస్తూనే 'రాజా నీతో ముఖ్యవిషయం చెప్పాలనుకుంటున్నా. అలా హోటలుకు పోదాం పద' అన్నాడు.

ఇద్దరూ హోటల్లో ఒక రూంలో కూర్చున్నారు.

"రాజా నువ్వు నన్ను క్షమించాలిరా. తప్పకుండా క్షమిస్తానంటే ఒక విషయం చెప్తా..." "ఒకరోజున నువ్వు లేని టైములో నీ 'మిసెస్' దగ్గర్నుంచి ఒక ఉత్తరం వచ్చింది.

"దాన్ని చూడగానే చింపబుద్ధయింది."

దాన్ని చించి చదివా. అలాంటి ఉత్తరం ఈ జన్మలో నేను చూడలేనని దాన్ని దాచుకోవాలనుకున్నా. అయినా నీకు చెప్పకుండా నీ ఎదుట నిలవటానికి మొహం చెల్లలేదు ఇదిగో ఉత్తరం...నన్ను క్షమించు రాజా, క్షమించు" అంటూ ఉత్తరం రాజాకిచ్చాడు చంద్రం.

"చంద్రం నువ్వుకూడా" అంటూ రాజా ఏదో చెప్పబోయేంతలో—

"రాజా, నువ్వేంకేం చెప్పకురా. నన్ను క్షమించావను చాలు" అన్నాడు చంద్రం.

తను చేసినపని చెప్పటానికి నోరు తెరచిన రాజా అలానే ఉండిపోయాడు. ★

---

న్నట్టు నటించసాగారు.

"అందరూ వారివారి నగలూ, డబ్బూ యిలా తేండి" అని గద్దించాడు. వాడి కంఠం విని, పిడుగుల కన్నట్టు అందరూ ఉలిక్కిపడ్డారు.

చేతిలోని రివాల్వర్ దీపపుకాంతిలో మిలమిల మెరిసిపోతూంది.

అనుకోకుండా జరిగిన ఈ ఉపద్రవానికి అంతా విస్తుపోతున్నారు. గాభరా పడుతున్నారు. విచారిస్తున్నారు. ముసుగులో

## శిక్ష

వెయ్యిదేవతలకు మొక్కుకుంటున్నారు.

"ఊఁ! ఆలస్యం చెయ్యకండి. లేకుంటే ఒక్కొక్కర్నీ కాల్చేస్తాను" అన్నాడు కర్కశంగా.

అందరూ గడగడలాడిపోయారు.

స్త్రీలు కొందరు నగలు చేతపట్టుకుని, యిద్దామా వద్దా అని సంకోచపడుతున్నారు. మరికొంతమంది మెడమీద చేతులు వేసి, నగలు తీయకుండానే, తీస్తున్నట్టు నటిస్తున్నారు.

ప్రతి ఒక్కరి చెవులూ కని పెడుతూనే ఉన్నారు.

కొంతమంది మగవాళ్ళు పర్సులు తీసి వణుకుతున్న చేతులతో బల్లమీద పెట్టారు. మరికొందరు ఎటో చూస్తూ ఆలోచిస్తున్నారు. పసిపిల్లలు ఏడుపు లంకించుకున్నారు.